96వ రాజ్యాంగ సవరణ @ 'ఒడియా'

1. **భారత జాతీయ గీతానికి (National Anthem of India - జనగణమన) సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
1. జనగణమన గీతం, వాస్తవానికి రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రచించారు
2. ఇది పాడిన మొదటి రాజకీయ సందర్భం 1896 భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలు

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
A) 1 B) 2
C) 1, 2 సరైనవే D) 1, 2 సరికావు
సమాధానం: A

వివరణ: రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రచించిన జనగణమన గీతం హిందీ వెర్షన్‌లో జనవరి 24, 1950న రాజ్యాంగ సభ ద్వారా భారత జాతీయ గీతంగా స్వీకరించబడింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ఠాగూరే సృష్టించాడు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది.

డిసెంబర్ 27, 1911న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా పాడారు.

బంకించంద్ర ఛటర్జీ సంస్కృతంలో స్వరపరచిన జాతీయ గేయం (National Song of India - వందేమాతరం) స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చింది. జనవరి 24, 1950న రాజ్యాంగ సభ ద్వారా భారత జాతీయ గేయంగా స్వీకరించబడింది. దీనికి జనగణమనతో సమాన హోదా ఉంటుంది. ఇది పాడిన మొదటి రాజకీయ సందర్భం 1896 భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలు. ఈ వందేమాతర గీతాన్ని మొదటగా ఆలపించింది రవీంద్రనాథ్ ఠాగూరే కావడం విశేషంగా చెప్పవచ్చు. ఆయన ఈ గేయాన్ని 1896లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో పాడారు.

2. **కింది ప్రణాళికలను, వాటిని రూపొందించిన వారితో సరిపోల్చండి.**
1. పీపుల్స్ ప్లాన్ - నారాయణ్ అగర్వాల్
2. సర్వోదయ ప్రణాళిక - జయప్రకాష్ నారాయణ్
3. గాంధేయ ప్రణాళిక - వినోబాభావే

పైన ఇచ్చిన వాటిలో ఎన్ని జతలు సరిగా సరిపోలాయి?
A) ఏదీ కాదు B) ఒకే ఒక జత
C) కేవలం రెండు జతలు
D) మొత్తం మూడు జతలు
సమాధానం: B

వివరణ: భారతదేశంలో ప్రణాళికల పితామహుడు- మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ప్రణాళికలకు సంబంధించిన వివిధ అంశాలను తెలుపుతూ ఇతడు 1934లో Planned Economy for India అనే గ్రంథం రాశారు. బాంబే ప్రణాళిక (Bombay Plan) (1943-44). బొంబాయికి చెందిన ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు A Plan of Economy development for India అనే పేరుతో Bombay Plan ను రూపొందించారు. బాంబే ప్రణాళికకు పెట్టుబడిదారీ లక్షణాలు ఉన్నాయి. బాంబే ప్లాన్‌ను 'టాటా బిర్లా ప్లాన్', 'పారిశ్రామిక ప్రణాళిక' అని కూడా అంటారు. ఇది భారీ, మౌలిక పరిశ్రమలకు ప్రాధాన్యాన్నిచ్చింది. ఈ ప్రణాళిక పెట్టుబడి రూ.10,000 కోట్లు. కాల వ్యవధి 15 సంవత్సరాలు. దీని లక్ష్యం తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడం. ఈ ప్రణాళిక ద్వారా జాతీయ ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు.

- 1950, జనవరి 1న జయప్రకాశ్ నారాయణ సర్వోదయ ప్రణాళికను ఆచార్య వినోబాభావే ఆశయాలకు అనుగుణంగా, గాంధీజీ సిద్ధాంతాలతో ప్రేరణ పొంది రూపొందించారు.
- **గాంధీ ప్రణాళిక (1944):** 1944లో గాంధీజీ సిద్ధాంతాలను (సామ్యవాద భావాలు) దృష్టిలో పెట్టుకుని శ్రీమన్నారాయణ అగర్వాల్ రూ.3,500 కోట్ల వ్యయంతో 'గాంధీ ప్రణాళిక'ను రూపొందించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి, కుటీర, చేనేత, హస్త కళలకు ప్రాధాన్యం ఇచ్చారు.
- **ప్రజా ప్రణాళిక (పీపుల్స్ ప్లాన్- 1945):** 1945లో ఇండియన్ లేబర్ ఫెడరేషన్‌కు చెందిన ఎం.ఎన్.రాయ్ ఈ ప్రణాళికను రూపొందించారు. 10 సంవత్సరాల కాలానికి రూ.15,000 కోట్ల వ్యయంతో వ్యవసాయ, వినియోగ వస్తువుల పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇచ్చారు. ఈ ప్రణాళిక సామ్యవాద లక్షణాలను కలిగి ఉంది. పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. ప్రైవేట్ రంగ పరిశ్రమలను జాతీయీకరణం చేయాలని, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని ఎం.ఎన్.రాయ్ పేర్కొన్నారు.

పేపర్ ప్లాన్: స్వాతంత్ర్యానికి ముందు రూపొందించిన ప్రణాళికలను పేపర్ ప్లాన్ (Paper Plan) అంటారు. వీటిని ప్రభుత్వం అమలు పరచలేదు.

3. **కింది వాటిని కాలక్రమానుసారం అమర్చండి.**
1. ఆగస్టు ఆఫర్ 2. సిమ్లా సమావేశం
3. క్రిప్స్ మిషన్ 4. క్యాబినెట్ మిషన్ ప్లాన్

కింద ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
A) 1, 2, 3, 4 B) 2, 4, 3, 1
C) 1, 3, 2, 4 D) 4, 2, 3, 1
సమాధానం: C

వివరణ: a) సైమన్ కమిషన్-1927, b) లార్డ్ బిర్కెన్ హెడ్ సవాల్ నెహ్రూ రిపోర్టు-1928, c) ఆగస్టు ఆఫర్/ఆగస్టు ప్రతిపాదనలు-1940 (లార్డ్ లిన్‌లిత్‌గో), d) క్రిప్స్ మిషన్/క్రిప్స్ రాయబారం-1942, e) సీఆర్ ఫార్ములా-1944, f) వేవెల్ ప్రణాళిక-1945, g) సిమ్లా సమావేశం-1945, h) క్యాబినెట్ మిషన్ ప్లాన్-1946 (సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఏవీ అలెగ్జాండర్, లార్డ్ పెథిక్ లారెన్స్), i) అట్లీ ప్రకటన-1947, j) మౌంట్ బాటన్ ప్లాన్-1947.

4. **కింది వాటిని సరిపోల్చండి.**
1. నాలుగో షెడ్యూల్: రాజ్యసభలో సీట్ల కేటాయింపు
2. ఐదో షెడ్యూల్: అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన నిబంధనలు
3. ఏడో షెడ్యూల్: కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాల విభజన
4. తొమ్మిదో షెడ్యూల్: ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కారణంగా న్యాయపరమైన పరిశీలన నుంచి చట్టాలు, నిబంధనల రక్షణ

పైన ఇచ్చిన ఎన్ని జతలు సరిగా సరిపోలాయి?
A) ఒక జత మాత్రమే B) రెండు జతలు
C) మూడు జతలు
D) మొత్తం నాలుగు జతలు
సమాధానం: C

వివరణ: షెడ్యూల్స్ వివరాలు

- **షెడ్యూల్-1:** భారత భూభాగం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, వాటి పేర్ల విస్తరణ
- **షెడ్యూల్-2:** రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు, లోక్‌సభ, విధాన సభల స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, రాజ్యసభ-విధాన పరిషత్‌ల చైర్మన్‌లు, డిప్యూటీ చైర్మన్‌లు, సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన, ఇతర న్యాయమూర్తులు, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ల వేతనాలు
- **షెడ్యూల్-3:** కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర శాసన సభల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కాగ్, పార్లమెంట్, రాష్ట్ర శాసన సభలకు పోటీ చేసే అభ్యర్థులు చేయాల్సిన ప్రమాణ స్వీకార విషయాలు
- **షెడ్యూల్-4:** రాజ్యసభలో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించిన సీట్ల వివరాలు
- **షెడ్యూల్-5:** గిరిజన ప్రాంతాల పాలన
- **షెడ్యూల్-6:** అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాలకు చెందిన గిరిజన ప్రాంతాల పాలన
- **అసోం షెడ్యూల్ ప్రాంతం:** ఉత్తర కచార్ జిల్లా కొండ ప్రాంతం, కర్బి అన్‌లాంగ్ జిల్లా, బోడోలాండ్ జిల్లాలోని కొంత ప్రాంతం
- **మేఘాలయ షెడ్యూల్ ప్రాంతం :** కాశీ జిల్లా కొండ ప్రాంతాలు, జయంతియా జిల్లా కొండ ప్రాంతాలు, గారో జిల్లా కొండ ప్రాంతాలు
- **త్రిపుర షెడ్యూల్ ప్రాంతం:** త్రిపుర గిరిజన ప్రాంత జిల్లా
- **మిజోరం షెడ్యూల్ ప్రాంతం:** చక్మా జిల్లా, మురా జిల్లా, లాయ్ జిల్లా
- **షెడ్యూల్-7:** కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన జాబితాలు 1950లో కేంద్రంలో 97 జాబితాలు, రాష్ట్రంలో 66 జాబితాలు, ఉమ్మడిగా 47 జాబితాలు ఉన్నాయి.
- **షెడ్యూల్-8:** రాజ్యాంగం గుర్తించిన భాషల వివరాలు ఉన్నాయి. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు అందులో తెలుగు, కన్నడం, హిందీ, సంస్కృతం, అస్సామీ, గుజరాతీ, పంజాబీ, ఒరియా, తమిళం, మలయాళం, ఉర్దూ, బెంగాలీ, కశ్మీరి, మరాఠీ భాషలు ఉన్నాయి. ప్రస్తుతం 22 భాషలు గుర్తించారు. 2011లో 96వ రాజ్యాంగ సవరణ ద్వారా ఒరియాను 'ఒడియా'గా మార్చారు. 1967లో 21వ రాజ్యాంగ సవరణ ద్వారా సింధీ భాషను, 1992లో 71వ రాజ్యాంగ సవరణ ద్వారా కొంకణి, మణిపురీ, నేపాలీ భాషలను, 2003లో 92వ రాజ్యాంగ సవరణ ద్వారా బోడో, డోంగ్రి, మైథిలి, సంతాలీ భాషలను చేర్చారు. ఎనిమిదో షెడ్యూల్‌లో ఇంగ్లీష్ భాషను గుర్తించలేదు.
- ఇంగ్లీష్ అధికార భాషగా ఉన్న రాష్ట్రం నాగాలాండ్
- భారత్‌లో మాట్లాడే విదేశీ భాష నేపాలీ
- ప్రాచీన హోదా పొందిన భాషలు: తమిళం-2004, సంస్కృతం-2005, తెలుగు-2008, కన్నడం-2008, మలయాళం-2013, ఒడియా-2014.
- **షెడ్యూల్-9:** ఇందులో భూసంస్కరణలను వివరించారు. ప్రారంభంలో 13 భూసంస్కరణల చట్టాలు ఉండగా ప్రస్తుతం 284 ఉన్నాయి. తొమ్మిదో షెడ్యూల్‌ను 1951 మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో పొందుపరిచారు.
- **షెడ్యూల్-10:** ఇందులో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పొందుపరిచారు. 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 1985లో దీన్ని చేర్చారు. దీన్ని అవకాశవాద రాజకీయాలను అడ్డుకొనేందుకు రూపొందించారు.
- **షెడ్యూల్-11:** ఇందులో గ్రామ పంచాయతీల వివరాలను చేర్చారు. 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలు నిర్వర్తించాల్సిన 29 విధులను 11వ షెడ్యూల్‌లో పేర్కొన్నారు.
- **షెడ్యూల్-12:** ఇందులో మున్సిపాలిటీల వివరాలు చేర్చారు. 1992లో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాలిటీలు నిర్వర్తించాల్సిన 18 విధులను 12వ షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

5. **కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.**
1. చంద్రయాన్-3 ల్యాండర్ 'విక్రమ్' సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ప్రదేశానికి 'శివశక్తి పాయింట్' అని పేరు పెట్టారు
2. చంద్రుని ఉపరితలంపై ల్యాండ్ అవుతుండగా చంద్రయాన్-2 ల్యాండర్ కూలిన ప్రదేశానికి 'తిరంగా పాయింట్' అని పేరు పెట్టారు
3. ఆగస్టు 23న చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయ్యింది. ఈ రోజును 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా జరుపుకొంటారు

పైన పేర్కొన్న స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
A) 1 మాత్రమే B) 2 మాత్రమే
C) 1, 3 మాత్రమే D) 1, 2, 3
సమాధానం: (డి)

వివరణ: చంద్రయాన్ -3 ల్యాండర్ 'విక్రమ్' సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ప్రదేశానికి 'శివశక్తి పాయింట్' అని పేరు పెట్టారు. చంద్రయాన్-2 ల్యాండర్ 2019లో చంద్రుని ఉపరితలంపై ల్యాండ్ అవుతుండగా కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా పాయింట్' అని పేరు పెట్టారు. చంద్రయాన్-3 ల్యాండర్ ఆగస్టు 23న చంద్రుని ఉపరితలంపై ల్యాండ్ అయ్యింది. ఈ రోజును 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా జరుపుకొంటారు. అందువల్ల మూడు స్టేట్‌మెంట్‌లూ సరైనవే.

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్,
హైదరాబాద్

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

గతిశక్తి విశ్వవిద్యాలయంలో...

వడోదరలోని గతిశక్తి విశ్వవిద్యాలయంలో యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** అండర్ గ్రాడ్యుయేట్ (బీటెక్), పీజీ (ఎంబీఏ), ఎంటెక్, ఎంబీఏ, పీహెచ్‌డీ దరఖాస్తు, చివరితేదీ తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://gsv.ac.in

యూపీఎస్సీ....

కేంద్రంలోని వివిధ శాఖల్లో కింది పోస్టుల భర్తీకి యూపీఎస్సీ ప్రకటన విడుదల చేసింది

- **మొత్తం ఖాళీలు:** 147
- **పోస్టులు:** సైంటిస్ట్ బీ, ఆంత్రోపాలజీ, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితరాలు
- **చివరితేదీ:** ఏప్రిల్ 11
- **వెబ్‌సైట్:** https://www.upsconline.nic.in

మేనేజర్లు

ఇంజిన్ ఫ్యాక్టరీ ఆవడిలో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** మేనేజర్, కన్సల్టెంట్
- **విభాగాలు:** సివిల్, మెకానికల్ మెయింటెనెన్స్, క్వాలిటీ, ప్రొడక్షన్, ఆర్ అండ్ డీ
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 12
- **వెబ్‌సైట్:** www.avnl.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. పాలిటీ, టెట్..పెడగాగి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

హైదరాబాద్ హితరక్షణ సమితిని ఏర్పాటు చేసినది?

1. **హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయాలని జాయిన్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన హెచ్ఎస్‌సీ అధ్యక్షుడు?**
1) బూర్గుల రామకృష్ణారావు
2) కె.వి. రంగారెడ్డి
3) స్వామి రామానంద తీర్థ
4) మోతీలాల్ నెహ్రూ

జవాబు: 1947 ఆగస్టు 7న అప్పటి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ (హెచ్ఎస్‌సీ) అధ్యక్షుడైన స్వామి రామానంద తీర్థ జాయిన్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేద్దాం నిజాం రాచరికపు గోడలు బద్దలు కొడుదాం అని పిలుపునిచ్చాడు.

2. **కింది వాటిలో సరైనది ఏది?**
ఎ) 1947 డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని కింగ్‌కోఠి వద్ద నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్‌పై బాంబు దాడి జరిగింది.
బి) ఈ బాంబు దాడిలో పాల్గొని అరెస్టయిన వారు నారాయణ్‌రావు పవార్, జగదీష్, అంజన్న (గంగరాజు/గండయ్య)
సి) నారాయణ్‌రావు పవార్‌కి శిక్షణ ఇచ్చింది కొండా లక్ష్మణ్‌బాపూజీ
డి) పైవన్నీ సరైనవే
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) సి మాత్రమే

జ: కింగ్‌కోఠి వద్ద మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై దాడి జరిగింది.

3. **కింది వాటిలో సరికాని వాటిని గుర్తించండి?**
ఎ) హైదరాబాద్‌పై చేసే సైనిక చర్యకు పోలీస్‌చర్య అని పేరు సూచించిన వ్యక్తి సి. రాజగోపాలచారి (రాజాజీ
బి) సెప్టెంబర్ 17న మహారాష్ట్రలో మరాఠ్వాడ సంగ్రామ్ ముక్తి దివస్‌గా నిర్వహిస్తారు
సి) కమ్యూనిస్టులు తెలంగాణలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా నిర్వహిస్తారు
డి) ది ఎండ్ ఆఫ్ యాన్ ఎరా అనే పుస్తక రచయిత - లాయక్ అలీ
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) డి 4) ఎ

జ: 'ది ఎండ్ ఆఫ్ యాన్ ఎరా' పుస్తక రచయిత కె.ఎం. మున్షీ

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

'ట్రాజెడీ ఆఫ్ హైదరాబాద్' పుస్తక రచయిత - లాయక్ అలీ

4. **హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఏ పార్టీ పేరుతో ఎన్నికల బరిలో నిలిచారు?**
1) పీజెంట్స్, వర్కర్స్ పార్టీ
2) సోషలిస్ట్ పార్టీ
3) షెడ్యూల్డ్ క్యాస్ట్ & ఫెడరేషన్ పార్టీ
4) పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ

జ: కమ్యూనిస్ట్ పార్టీ మీద నిషేధం ఉండటం వల్ల పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ పీడీఎఫ్ పార్టీ గుర్తుపై పోటీ చేశారు.

5. **కింది వాక్యాలను గమనించండి?**
ఎ) తెలంగాణ ప్రాంతీయ కమిటీ 1958లో ఏర్పడింది
బి) తెలంగాణలో మిగులు నిధుల వినియోగానికి తెలంగాణ ప్రాంతీయ కమిటీ ప్రణాళిక రూపొందిస్తుంది.
సి) తెలంగాణ ప్రాంతీయ కమిటీ మొదటి అధ్యక్షుడు కె. అచ్యుతరెడ్డి
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

6. **1952లో హైదరాబాద్ హితరక్షణ సమితిని ఏర్పాటు చేసినది?**
1) జి.రామాచారి 2) బుచ్చయ్య
3) రామకృష్ణారావు
4) గోవిందరావు దేశ్‌పాండే

జ: 1952లో వరంగల్‌లో జరిగిన గైర్ ముల్కీ ఉద్యమంలో భాగంగా చించోలి ఎమ్మెల్యే జి.రామాచారి హైదరాబాద్ హితరక్షణి సమితిని స్థాపించాడు

7. **1969 తెలంగాణ ఉద్యమకాలంలో ఓయూ ప్రొఫెసర్ల సదస్సులో డా. 'కె.ఎల్.రావు - నాగార్జునసాగర్' అనే ఆర్టికల్ ప్రచురించి ప్రసంగించిన వారు?**
1) ఆర్.విద్యాసాగర్ రావు
2) ప్రొ. జయశంకర్
3) డి.ఎస్.రెడ్డి
4) కాళోజి నారాయణరావు

జ: 1969లో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 'నీళ్లు-నిధులు' అనే సదస్సులో ప్రొ. జయశంకర్ నీళ్ల దోపిడీపై 'డా.కె.ఎల్.రావ్ -నాగార్జున సాగర్' అనే వ్యాసంపై ప్రసంగించారు.

8. **1966లో ఉర్దూ స్థానంలో తెలుగును అధికార భాషగా ప్రకటించిన సమయంలో ఉన్న ముఖ్యమంత్రి?**
1) నీలం సంజీవరెడ్డి
2) కాసు బ్రహ్మానందరెడ్డి
3) పీవీ నరసింహారావు
4) మర్రి చెన్నారెడ్డి

జ: 1966 లో ఉర్దూ స్థానంలో తెలుగు భాషను అధికార భాషగా ప్రకటించిన అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి (1964-1971)

9. **కింది వాటిని జతపరచండి?**
1) తెలంగాణ మృతవీరుల దినం ఎ) 1969, జూలై 10
2) ఇందిరాగాంధీ అష్టసూత్ర పథకం ప్రకటించిన రోజు
బి) 1969 మార్చి 25
3) తెలంగాణ పరిరక్షణల దినం
సి) 1969 మే 17
4) తెలంగాణ ప్రజా సమితి ఏర్పాటు
డి) 1969 ఏప్రిల్ 11
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

10. **తెలంగాణలో మిగులు నిధులు వున్నట్లు తేల్చిన కమిటీలు ఏవి?**
1) లలిత్ కుమార్ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ
2) భార్గవ కమిటీ, వాంఛూ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ
3) లలిత్ కుమార్ కమిటీ, భార్గవ కమిటీ
4) శ్రీకృష్ణ కమిటీ, వాంఛూ కమిటీ

జ: 1969 ఉద్యమం వల్ల తెలంగాణ మిగులు నిధులపై లెక్కించేందుకు లలిత్‌కుమార్ కమిటీ, వశిష్ట భార్గవ కమిటీ, వాంఛూ కమిటీలు ఏర్పడ్డాయి.

11. **కింది వాటిలో ఏ పథకానికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యాంగంలో ఆర్టికల్ 31(డి)లో పొందుపరిచారు?**
1) అష్టసూత్రాల పథకం
2) జీవో నెం. 36
3) ఆరు సూత్రాల పథకం
4) పంచ సూత్రాల పథకం

జ: జై ఆంధ్ర ఉద్యమాన్ని చల్లబర్చడానికి 6 సూత్రాల ప్రకటన ఇందిరాగాంధీ 1973 సెప్టెంబర్ 21న ప్రకటించారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ 1974 మే నెలలో 32వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 371 (డి) లో పొందుపరిచారు.

12. **కింది వాటిలో ఎన్.టి. రామారావుతో సంబంధం ఉన్న కమిటీ?**
ఎ) జయభారత్ రెడ్డి నాయకత్వంలో ఆఫీసర్స్ కమిటీ
బి) సుందరేషన్ ఐఏఎస్ కమిటీ
సి) జీవో నెం. 610
డి) జెటో మంగల్‌దాస్ గిర్గ్లానీ కమిటీ
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవేవీకాదు

జ: జయభారత్ రెడ్డి ఆఫీసర్స్ కమిటీ, సుందరేశన్ కమిటీ, జీవో నెం 610, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలోని ఆంధ్ర అధికారుల లెక్కలపై వేసిన కమిటీ. జెటో మంగల్‌దాస్ గిర్గ్లాని కమిటీ వేసినది నారా చంద్రబాబునాయుడు.

13. **కింది వాటిని సరిగా జతపరచండి?**
1) గొల్లపల్లి సభ ఎ) 1967
2) జగిత్యాల జైత్రయాత్ర బి) 1981
3) ఇంద్రవెల్లి సంఘటన సి) 1978
4) నక్సల్‌బరి ఉద్యమం డి) 1977
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

14. **కింది వాటిలో సరికాని వాక్యం ఏది?**
1) జై తెలంగాణ పార్టీని స్థాపించినది - పట్లోళ్ల ఇంద్రారెడ్డి
2) తెలంగాణ రాష్ట్ర పార్టీని స్థాపించినది -గాదె ఇన్నయ్య
3) తెలంగాణ సాధన సమితి పార్టీని స్థాపించినది - ఆలె నరేంద్ర
4) తెలంగాణ ఇంటి పార్టీని స్థాపించినది - దేవేందర్ గౌడ్

జ: తెలంగాణ ఇంటిపార్టీని స్థాపించినది చెరుకు సుధాకర్

15. **కింది వాటిలో సరైనవి ఏవి?**

రచయిత	పాట
ఎ) అందెశ్రీ -	చూడ చక్కాని తల్లి
బి) జయరాజ్ -	వందనాలమ్మా
సి) గూడ అంజయ్య -	ఊరు మనదిరా
డి) గోరటి వెంకన్న -	పల్లె కన్నీరు పెడుతుందో

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

- అందెశ్రీ తన తల్లి సూరమ్మ మీద పాడిన పాట చూడ చక్కాని తల్లి
- జయరాజ్ వందనాలమ్మా అమ్మా వంద నాలమ్మా
- గూడ అంజయ్య - ఊరు మనదిరా ఈ వాడ మనదిరా (ఎర్రసైన్యం సినిమా)
- గోరటి వెంకన్న - పల్లె కన్నీరు పెడుతుందో (కుబుసం సినిమా)

16. **కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?**
ఎ) సౌలార్‌జంగ్ -2 సంస్కరణల్లో భాగంగా రాజ్యాన్ని 5 సుబాలుగా 17 జిల్లాలుగా విభజించారు.
బి) సిర్పూర్-తాండూర్‌కి 1877-78 వరకు ఉప జిల్లాగా ఉంది.
1) ఎ, బి సరైనవి
2) ఎ, బి సరికాదు
3) ఎ సరికాదు , బి సరైంది
4) ఎ సరైంది, బి సరికాదు

17. **కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?**
ఎ) 1856లో ఆధునిక టంకశాల ఏర్పాటు చేయబడింది
బి) 1857లో నజీర్‌ఉద్దౌలా పేరు మీద నాణేలను ముద్రించారు
సి) వీరి కాలంలో నాణేలను హోన్నులు అనేవారు
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి సరికాదు, సి సరైంది
3) ఎ, సి సరైనవి, బి సరికాదు
డి) ఏదీకాదు

18. **కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?**
ఎ) 1855లో దారుల్ ఉలూమ్ అనే విద్యా సంస్థను ఏర్పాటు చేశారు
బి) ఇది హైదరాబాద్‌లో తొలి పాఠశాల
సి) ఇందులో ఉర్దూలో బోధన ఉండేది
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ సరైంది, బి, సి సరికాదు
3) ఎ, బి సరైనవి, సి సరికాదు
4) ఏ, సి సరైనవి, బి సరికాదు

సమాధానాలు

1-3	2-2	3-3	4-4
5-4	6-1	7-2	8-2
9-3	10-3	11-3	12-3
13-2	14-4	15-4	16-సి
17-బి	18-బి		

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. **పుష్పక్ విమాన్‌కు సంబంధించి కింది అంశాల్లో సరైనవి?**
1) ఇది పునర్వినియోగ రాకెట్
2) ఇస్రో దీన్ని మార్చి 22న ప్రయోగించింది
3) రీ యూజబుల్ లాంచ్ వెహికల్ ప్రయోగాల్లో ఇది మూడోది
4) పైవన్నీ
జవాబు: 4

2. **ఎస్‌నీవో స్టార్టప్ నాలుగో ఎడిషన్ ఎక్కడ జరిగింది?**
1) షాంఘై 2) న్యూఢిల్లీ
3) ఇస్లామాబాద్ 4) పైవేవీ కాదు
జవాబు: 2

3. **ప్రపంచ జల దినోత్సవాన్ని ప్రతి ఏటా మార్చి 22న జరుపుకొంటారు. అయితే 2024 ఏడాది జలదినోత్సవ థీమ్?**
1) పాడుపు నీరు, పచ్చని భూమి
2) నీటి పాడుపు, చక్కటి భవిష్యత్
3) సమృద్ధి, శాంతి కోసం నీరు
4) శాంతి కోసం, సమాజం కోసం నీరు
జవాబు: 3

4. **ఆపరేషన్ గరుడ దేనికి సంబంధించినది?**
1) వాయుసేన చేసిన ఆపరేషన్
2) డ్రగ్ నెట్‌వర్క్‌ను భగ్నం చేసేందుకు నిర్వహించిన ఆపరేషన్
3) తీరప్రాంతంలో తీవ్రవాద కదలికలను కనిపెట్టే ఆపరేషన్
4) పైవేవీ కాదు
జవాబు: 2

5. **భూటాన్ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని భారత దేశ ప్రధాని మోదీకి ప్రదానం చేశారు. ఈ అవార్డు పేరు?**
1) జిగ్మే ఖేసర్ నాంగ్యేల్
2) డ్రూక్ గ్యాల్పో
3) నైబర్‌హుడ్ ఫస్ట్
4) పైవన్నీ
జవాబు: 2

6. **ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు తొలి టీకాను ఏ దేశ పరిశోధకులు రూపొందించారు?**
1) యూఎస్ఏ 2) బ్రిటన్
3) జర్మనీ 4) చైనా
జవాబు: 2

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...